1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 2  సంచిక : 17  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  గురువారం 28 నవంబర్ 2024  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 02 ISSUE : 17 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 28 Novmbar 2024 PAGES : 8 PRICE : 5/-

# దటేజ్.. 'పవర్ స్టార్'

## ఢిల్లీ వేదికగా 'ఏపీ' ప్రయోజనాలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగులు



- అర్ధగంటసేపు భేటీలో 'పవన్' భుజంతట్టిన ప్రధాని మోదీ
- మహారాష్ట్రలో ఎన్డీఏ గెలుపు 'ఆంధీ' ప్రభంజనమన్న మోదీ ప్రశంసలు
- రెండ్రోజుల పర్యటనలో కేంద్రమంత్రులతో వరుసగా చర్చలు..వినతులు
- పవన్ కళ్యాణ్ అడిగిందే తడవుగా ఏపీకి ప్రాజెక్టులు, నిధులకు 'కేంద్రం' మొగ్గు
- పవన్ కళ్యాణ్ కలిసిన మరునాడే ఏపీ పర్యాటకానికి కేంద్రం నిధుల విడుదల
- రూ.113.751 కోట్లు విడుదల చేసిన కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్
- గడచిన ఐదేళ్లలో జగన్ ఢిల్లీ టూర్లు కేసుల మాఫీకే సరిపోయింది..
- ఆనాటి సీఎం రాష్ట్ర ప్రయోజనాలపై ఢిల్లీలో ఏనాడూ చర్చించింది లేదంటున్న విశ్లేషకులు
- జనసేనాని పవన్ కళ్యాణ్ చొరవను ప్రసంసిస్తోన్న జాతీయ మీడియా
- 'పవన్' ఢిల్లీ టూర్ ను ఆసక్తికరంగా అనుసరించిన నెటిజన్లు





**అమరావతి:**

దేశవ్యాప్తంగా అందరి కళ్ళూ ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ వైపే చూస్తోన్నాయి. మహారాష్ట్రలో విజయం తరువాత బీజేపీ కొత్త వ్యూహాలకు పదును పెట్టే సమయాన ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఢిల్లీలో అడుగుపెట్టడం సరికొత్త ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈక్రమంలోనే ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ ఢిల్లీలో ప్రధాని మోదీతో ప్రత్యేకంగా సమావేశమై సుమారు అర్ధగంటకు పైగానే చర్చించారు. ఎన్డీఏ భవిష్యత్ రాజకీయ వ్యూహాల్లో పవన్ పాత్ర కీలకం కానుందనే అంచనాలతో ఈ భేటీ ఆసక్తిని పెంచుతోంది. రాష్ట్ర ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకుని ఢిల్లీ పర్యటించిన పవన్ కళ్యాణ్ కృషిని విశ్లేషకులు, మేధావులు మెచ్చుకుంటున్నారు. - మిగతా3లో




# స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం అదే

- స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై నారా లోకేశ్ సమీక్ష
- స్కిల్ సెన్సస్ నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉండాలని స్పష్టీకరణ
- ప్రీ ఎసెస్ మెంట్ తో పాటు అర్హతలను ఇంటిగ్రేట్ చేయాలని సూచన

**అమరావతి**

స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేశ్ బుధవారం నాడు సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, ప్రీ ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా - మిగతా3లో

# టీడీపీలో రెట్టించిన ఉత్సాహం



- పార్టీ కేడర్‌కు చంద్రబాబు అభినందనలు
- కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు
- అనతికాలంలోనే 52 లక్షల సభ్యత్వాలకు చేర్చడంపై ప్రత్యేకంగా మంత్రి లోకేష్‌కు అభినందనలు
- భయపడకుండా పోరాటం చేయడం వల్ల 57 శాతం ఓట్లతో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి విజయం సాధించింది
- ఓడిపోయిన 11 సీట్లు కూడా అతి తక్కువ మెజారిటీతోనే
- కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకొచ్చాం

**అమరావతి**

జగన్ ప్రభుత్వ అరాచక పాలనలో టీడీపీ కార్యకర్తలు ప్రాణాలు, ఆస్తులు పోగొట్టుకున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, గ్రామస్థాయి కార్యకర్తలతో ఇవాళ(బుధవారం) చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సభ్యత్వ నమోదులో మొదటి పది స్థానాల్లో ఉన్న నియోజకవర్గ ఎమ్మెల్యేలు, నేతలను అభినందించారు. అనతికాలంలోనే 52 లక్షల సభ్యత్వాలకు చేర్చడంపై ప్రత్యేకంగా మంత్రి లోకేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. "అన్ని విధాలా దెబ్బతిన్న ఏపీని గాడిన పెడుతూనే టీడీపీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చామని - మిగతా3లో



## అదానీని ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?

- అదానీ జైల్లో ఉండాలన్న రాహుల్ గాంధీ
- కేంద్రంలోని కొందరు పెద్దలు అదానీని కాపాడుతున్నారని విమర్శ
- లంచాల ఆరోపణలను అదానీ ఒప్పుకోరని వ్యాఖ్య
- పార్లమెంట్ ఉభయ సభలను కూడా అదానీ అంశం కుదిపేస్తోంది.

# టీడీపీలో రెట్టించిన ఉత్సాహం

-మొదటిపేజీ తరువాయి

గుర్తుచేశారు. సరైన మనిషి...సరైన చోట ఉంచుతామన్న మాటకు కట్టుబడి పార్టీ కోసం శ్రమించిన వారిని పదవుల్లో నియమిస్తున్నాం. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా మొన్నటి ఎన్నికల్లో టీడీపీ శ్రేణులు కష్టపడి పని చేశారు. అయినా భయపడకుండా పోరాటం చేయడం వల్ల 57 శాతం ఓట్లతో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమి విజయం సాధించింది. ఓడిపోయిన 11 సీట్లు కూడా అతి తక్కువ మెజారిటీతోనే. కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకొచ్చాం. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం. కొద్ది రోజుల్లోనే సాగునీటి సంఘాలు, కో-ఆపరేటివ్ ఎన్నికలు జరగనున్నాయి. వీటిల్లో కూడా కూటమి అభ్యర్థులే విజయం సాధించేలా పని చేయాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

**పార్టీ సభ్యత్వంలో ఇదొక చరిత్ర..**

"పార్టీ సభ్యత్వాన్ని గత నెల 26న ప్రారంభించాం... ఇప్పటికి 52.45 లక్షల మంది కార్యకర్తలు సభ్యత్వం తీసుకున్నారు. ఇదొక చరిత్ర. రాజంపేట, కుప్పం, కళ్యాణదుర్గం, పాలకొల్లు, ఆత్మకూరు, మంగళగిరి, కనిగిరి, కోడూరు, వినుకొండ, కావలి నియోజకవర్గాలు టాప్ 10లో ఉన్నాయి. అక్కడి



నాయత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. సభ్యత్వాల నమోదుపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని లక్ష్యం దిశగా తీసుకెళు_న్న మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నా. రోజుకు వేలాదిగా సభ్యత్వాలు నమోదువుతున్నాయి. తెలంగాణలో కూడా సభ్యత్వ నమోదు వేగం పుంచుకుంటోంది. రూ. లక్షతో శాశ్వత సభ్యత్వ విధానం మొదటిసారి తెచ్చాం. దీనికి కూడా అనూహ్యమైన స్పందన వస్తోంది. శాశ్వత సభ్యత్వ రుసుం ద్వారా వచ్చే వాటితో నిరుపేద కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం. గతంలో రూ.100లతో రూ.2 లక్షలు బీమా ఉండేది... ఇప్పుడు దాన్ని రూ.5 లక్షలకు పెంచాం. రాబోయే రోజుల్లో కార్యకర్తలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకొస్తాం" అని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

**వారికి చట్టపరంగా శిక్షపడేలా చేస్తాం..**

"ఐదేళ్లలో పార్టీ కేడర్ కు రూ.140 కోట్లు బీమా, ఆరోగ్యం, విద్య కోసం సాయం అందించాం. టీడీపీ బలోపేతానికి అన్ని ఆర్గనైజేషన్లలో పార్టీ నాయకత్వాన్ని నియమిస్తాం. రోడ్ల మరమ్మతులకు రూ.14 వందల కోట్లు మంజూరు చేశాం. సంక్రాంతి నాటికి ఏపీలో ఎక్కడా రోడ్లపై గుంతల్లేకుండా చేస్తాం. యువతకు ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమే. ప్రజలను చైతన్యవంతం చేస్తూ మనం చేస్తున్న మంచి కార్యక్రమాలను వివరించాలి. ఇది సంక్షేమానికి పెద్ద పీట వేసే ప్రభుత్వం. అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. సుపరిపాలనకు ప్రాధాన్యతనిస్తున్నాం. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తప్పులు చేసిన వారిని చట్టపరంగా శిక్షపడేలా చేస్తాం. గత ఐదేళ్లు విచ్చలవిడితనంతో ఎక్కడికక్కడ భూ సమస్యలు సృష్టించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తాం" అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

# దటీజ్..'పవర్ స్టార్'

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంలో గత పాలకుల ఐదేళ్ళ పాలనలో అప్పటి సీఎం ఢిల్లీ వెళ్ళిన ప్రతీసారీ రాష్ట్ర ప్రయోజనాలను పక్కనబెట్టి... వ్యక్తిగత ప్రయోజనాలకే సమయాన్ని కేటాయించినట్లు గుర్తుచేసుకోవడం గమనార్హం.

**భుజం తట్టి ప్రశంసించిన మోదీ:**

మరోవైపు మోదీ ఏపీ అభివృద్ధి ముఖచిత్రం మార్చేందుకు పవన్ కళ్యాణ్ చొరవను అభినందిస్తూ భుజం తట్టారు. మహారాష్ట్రలో ఎన్డీఏ మహాయుతి గెలుపు 'పవన్' ప్రభంజనంతోనే సాధ్యమైందని.. సూపర్ ఆంధీ ప్రభావాన్ని మరోమారు దేశం మొత్తం చూసిందన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం అన్నిరకాలుగా అండగా ఉంటుందని మోదీ స్వయంగా పవన్ కి హామినివ్వడం గమనార్హం.

**సంతృప్తికరంగా రెండ్రోజుల ఢిల్లీ టూర్:**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటన బిజీగా చాలా అర్థవంతంగా జరిగింది. రెండు రోజుల పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో పవన్ సమావేశమయ్యారు. ఏపీకి సంబంధించిన అంశాల పైన చర్చలు చేశారు. పర్యాటకం, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులకు పలు విజ్ఞాపనలు అందజేశారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్ష నేతగా పవన్ కు కేంద్రం మంత్రుల నుంచి సానుకూల స్పందన కనిపించింది. పవన్ అభ్యర్థనల పైన కేంద్ర మంత్రులు పలు అంశాలపై వెంటనే స్పందించి ఆమోదం తెలిపారు. గ్రామీణ రోడ్ల అభివృద్ధికి చేయూతనివ్వాలని, జలజీవన్ మిషన్ గడువు పొడిగించాలని, ఏపీలో పర్యాటకాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తోనూ మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.

తొలిరోజు పర్యటనలో పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి గజేంద్రసింగ్ శెకావత్ దృష్టికి పవన్ కల్యాణ్ ఏడు అంశాలను తీసుకెళ్లారు. కేంద్ర పర్యాటక శాఖ 'స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ క్యాపిటల్ ఇన్వెస్టిమెంట్ ప్యాకేజీ కింద రాష్ట్రం ప్రతిపాదించిన గండికోట, అఖండ గోదావరి, సూర్యలంక బీచ్‌లకు 250 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. అరకు, లంబసింగిల్లో ఎకో టూరిజం, ఎడ్వెంచర్ కేటగిరీలోకి వచ్చే పర్యాటక ప్రాజెక్టులు అభివృద్ధి చేయాలన్నారు.గోదావరి బ్యాక్ వాటర్‌లో హౌస్‌బోట్లు, నది తీరంలో చక్కటి వసతి ఏర్పాట్లతో కోనసీమ అభివృద్ధికి చేయూతనివ్వాలన్నారు. ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలాన్ని ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ 'ప్రసాద్' పథకంలో అరసవల్లి, మంగళగిరి ఆలయాలను చేర్చాలని విజ్ఞప్తి చేశారు. అమరావతిలో నిర్మించతలపెట్టిన అత్యాధునిక పర్యాటక భవన్‌కు కేంద్ర పర్యాటక శాఖ ఎంవోటీగా 80 కోట్లు విడుదల చేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వ గ్లోబల్ పర్యాటక మార్కెటింగ్‌లో ఏపీని తప్పనిసరిగా ప్రమోట్ చేయాలని కోరారు. పర్యాటక రంగంలో విద్యార్థులకు నైపుణ్యాలను అందించేలా జాతీయ పర్యాటక విశ్వవిద్యాలయాన్ని ఏపీలో నెలకొల్పాలని వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో బ్లూఫాగ్ బీచ్‌లు పెంచడానికి కేంద్రం నిధులిచ్చి సహకరించాలని కోరారు.గ్రామీణ రహదారుల అభివృద్ధి :తర్వాత కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్‌పాటిల్‌ను కలిసి ఏపీలో జల్‌జీవన్ మిషన్ పథకం అమలు కాలాన్ని 2027 వరకు పొడిగించాలని కోరారు. 2019-24 మధ్య అందించిన కనెక్షన్లలో కుళాయిల సామర్థ్యం, నీటి నాణ్యత అంశంలో ఇటీవల సర్వే నిర్వహించినట్లు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. 29.79 లక్షల కుటుంబాలకు కుళాయి కనెక్షన్లు అందలేదని, 2.27 లక్షల పంపులు పని చేయడం లేదని గుర్తించినట్లు చెప్పారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడం వల్ల ఈ పథకంలో 2 వేల కోట్ల రూపాయలే ఏపీ వాడుకుందని, ఇంకా 16 వేల కోట్లు వాడుకోవాల్సి ఉందన్నారు. ఆ నిధులు ఉపయోగించుకోవడానికి సహకరించాలని కోరారు. తర్వాత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన పవన్ ఏపీలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ నుంచి తీసుకునే రుణంలో వెసులుబాట్లు కల్పించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారు. ఏఐఐబీ నుంచి తీసుకున్న రుణానికి ప్రాజెక్టు గడువును రహదారి ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు ఇచ్చిన గడువును 2026 డిసెంబర్ వరకు పొడిగించాలని కోరారు. ఇందుకోసం బిల్లులు రీయింబర్స్‌మెంట్ పద్ధతిలో కాకుండా ముందుగానే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఏఐఐబీ గతంలో ఒప్పుకున్న ప్రకారం 3 వేల 834.52 కోట్ల రూపాయలు మంజూరు చేసేలా చూడాలని విన్నవించారు.

**లాతూరు నుంచి తిరుపతికి రైలు :**

పిఠాపురంలో రైల్వే లెవెల్ క్రాసింగ్ స్థానంలో ఆర్వోబీని ప్రధానమంత్రి గతిశక్తి కార్యక్రమం ద్వారా మంజూరు చేయాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి కోరారు. పిఠాపురంలోని శ్రీపాద వల్లభస్వామి దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం నాందేడ్ - సంబల్పూర్ నాగావళి ఎక్స్‌ప్రెస్, నాందేడ్-విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం-సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్, ఏపీ ఎక్స్‌ప్రెస్‌లకు పిఠాపురంలో హాల్ట్ ఇవ్వాలని కోరారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో మహారాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా లాతూరు నుంచి తిరుపతికి రైలు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.

**2021 నుంచి నిధులు అందలేదు :**

జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లు, డ్రెయిన్లు, అంగన్‌వాడీ, వ్యవసాయ ఉత్పత్తుల గిడ్డంగులు, మహిళా స్వయం సహాయక సంఘాల భవనాలకు అంచనా వ్యయం నిధులను పెంచాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు పవన్ విజ్ఞప్తి చేశారు. గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాల్లోని అంతర్గత దారులు కూడా బాగు చేసుకునేందుకు అవకాశం కల్పించాలన్నారు. 100 జనాభా దాటిన గ్రామాలకు సైతం అనుసంధాన రోడ్లు వేసుకునేందుకు పథకంలో చోటు కల్పించాలన్నారు. రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ ప్రోగ్రాం కింద కేంద్రం నుంచి రాష్ట్రానికి 2021 నుంచి నిధులు అందలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలని కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి రాజీవ్‌రంజన్‌సింగ్‌ను పవన్ కోరారు.

**రూ.113.751 కోట్లు విడుదలకు కేంద్ర ఉత్తర్వులు:**

ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక అభివృద్ధికి నూతనోత్తేజం వచ్చింది. తొలిరోజు ఢిల్లీ టూర్ లో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను కలిసిన పవన్ కళ్యాణ్ 'సాస్కి - 2024-25(స్పెషల్ అసిస్టెన్స్ టూ స్టేట్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్మెంట్)' పై విజ్ఞాపన పత్రం అందించారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి షెకావత్ ఏపీ పర్యాటక రంగానికి ఊతమిస్తూ 'సాస్కి' పథకానికి తొలి విడతగా రూ. 113.751 కోట్లు (66శాతం) విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పవన్ అడిగిందే తడవుగా కేంద్రమంత్రులు ఏపీ రాష్ట్ర ప్రయోజనాలు నెరవేర్చడం శుభపరిణామం. ఈక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవను అభినందిస్తూ సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమరావతి రాజధాని కోసం గెజిట్ దిశగా అడుగులు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి నగరాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి గెజిట్ జారీ చేసేలా చర్యలు చేపడతామని మంత్రి నారాయణ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి రాజధాని గడువు జూన్2తో పూర్తైన నేపథ్యంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ ఈ క్లారిటీ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని పార్లమెంటులో కేంద్రం గతంలోనే స్పష్టం గా చెప్పిందని, కేంద్రం అధికారిక గెజిట్ ను జారీ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని మంత్రి నారాయణ ప్రకటించారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉమ్మడి రాజధాని గడువు జూన్2తో ముగిసిపోయింది. దానిని పొడిగించడం, యథాతథ స్థితిని కొనసాగించడం వంటి నిర్ణయాలపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో అమరావతి రాజధానిపై స్పష్టత కొరవడింది.ఏపీ రాజధానిగా అమరావతిని దాదాపు పదేళ్ల క్రితం ఖరారు చేశారు. 2019 వరకు దాదాపు రూ.10వేల కోట్లను రాజధాని నిర్మాణం కోసం ఖర్చు చేశారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని నిర్మాణం నిలిపివేశారు. పరిపాలన రాజధాని నగరాన్ని విశాఖపట్నం మార్చాలని భావించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలతో పాటు పెట్టుబడిదారుల్లో కూడా స్పష్టత కొరవడింది. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఆర్నెల్లు గడుస్తున్న అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ కేంద్రం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో భవిష్యత్తుపై సందేహాలు నెలకొన్నారు.2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అదే ఏడాది చివరిలో గుంటూరు-విజయవాడ మధ్య కృష్ణా తీరంలో ఉన్న ప్రాంతంలో రాజధాని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. 2015 జనవరిలో ల్యాండ్ పూలింగ్ ప్రారంభించి రాజధాని కోసం భూ సమీకరణ ప్రారంభించారు. భూసేకరణ, ప్రభుత్వ భూములు, రైతుల నుంచి సమీకరించిన భూములతో కలిపి దాదాపు 51వేల ఎకరాల విస్తీర్ణంలో అమరావతి నిర్మాణాన్ని చేపట్టారు. 2019నాటికి దాదాపు రూ.10వేల కోట్ల రుపాయలను అమరావతిలో ఏపీ ప్రభుత్వం ఖర్చు చేసింది.2019జూన్‌లో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వ ప్రాధాన్యతల్లో అమరావతిని తొలగించారు. రాజధాని అభివృద్ధి ప్రాధికార సంస్థను అమరావతి ప్రాంతానికి పరిమితం చేశారు. ఈ మేరకు అమరావతి పరిధి, విస్తృతిని కుదిస్తూ జగన్ ప్రభుత్వం అసెంబ్లీలో చట్ట సవరణలు చేసింది.అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా కాకుండా పరిపాలన రాజధానిని విశాఖపట్నంకు, శాసన వ్యవస్థను అమరావతికి, న్యాయవ్యవస్థను కర్నూలుకు మారుస్తున్నట్టు ప్రకటించారు. దీనిపై దాదాపు మూడేళ్ల పాటు రకరకాల వివాదాలు, న్యాయపోరాటాలు జరిగాయి. చివరకు ఏపీ హైకోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయపరమైన వివాదాలను కొలిక్కి తెచ్చేందుకు 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మూడు రాజధానుల వ్యవహారంలో వైసీపీ ప్రభుత్వం వెనకడుగు వేసింది.ఏపీలో టీడీపీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు సమీపిస్తోంది. ఇప్పటి వరకు రెండు విడతల్లో అసెంబ్లీ సమావేశాలు, నాలుగు సార్లు క్యాబినెట్ సమావేశాలు జరిగాయి. వీటిలో అమరావతి అంశం తెరపైకి రాలేదు. 2024 జూన్2తో ఉమ్మడి రాజధాని గడువు ముగిసిపోయింది. అమరావతి భౌగోళిక పరిధిని పూర్వపు స్థితికి తీసుకు వచ్చే ప్రక్రియ కూడా జరగలేదు.

## భవిష్యత్ పర్యాటకానిదే..

-మొదటిపేజీ తరువాయి



వినియోగించాక తదుపరి విడత నిధులు (34 శాతం) విడుదల చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిందన్నారు. సాస్కి పథకం ద్వారా విడుదలైన నిధులతో అఖండ గోదావరి, గండికోటను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. సాస్కి నిధులతో ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కీలకమైన ప్రాజెక్టులను తగిన విధంగా అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలోని పర్యాటకులనే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించవచ్చని అన్నారు.

**భవిష్యత్ పర్యాటకానిదే..**

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వానికి సంబంధిత కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదిక (డీపీఆర్) సమర్పించామని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పర్యాటకాంధ్రప్రదేశ్ కు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు మంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్ అంతా పర్యాటకానిదే అని వ్యాఖ్యానించిన సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలు నిజం చేస్తూ త్వరితగతిన నిధుల విడుదలకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ టూరిజం అభివృద్ధికి కార్యాచరణ, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలుపై పర్యాటక శాఖ ప్రయత్నాలు చేస్తుందన్నారు. దేవాదాయ, ఆర్ అండ్ బీ శాఖల మంత్రులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధ్యక్షతన సమావేశం జరిగిందన్నారు. ఢిల్లీలో డిప్యూటీ సీఎం పర్యటించి త్వరితగతిన నిధులు విడుదలకు చొరవ చూపించడంపై కృతజ్ఞతలు తెలిపారు. గండికోటను ఇండియన్ గ్రాండ్ కేనియన్ లా అభివృద్ధి చేయవచ్చన్న పవన్ కళ్యాణ్ ఆలోచనలను ఆచరణలో చేసి చూపిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాబోయే ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో నెంబర్ 1 గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

## స్కిల్ సెన్సస్ అంతిమ లక్ష్యం అదే: మంత్రి నారా లోకేశ్



-మొదటిపేజీ తరువాయి

ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు. బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు. సెన్సస్ పూర్తయిన తర్వాత జె.పాల్ సంస్థ ద్వారా ఎనలిటిక్స్ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి సూచించారు. స్కిల్ సెన్సస్ తర్వాత పూర్తిస్థాయి సమాచారాన్ని వివిధ పరిశ్రమలు, సంస్థలకు అందుబాటులోకి తెస్తే వారికి అవసరమైన వారిని రిక్రూట్ చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి పెద్దఎత్తున తరలివస్తున్న కంపెనీ యాజమాన్యాలతో మాట్లాడి వారికి ఏవిధమైన సిబ్బంది అవసరమో తెలుసుకోవాలని, సంబంధిత అర్హతలుగల అభ్యర్థుల సమాచారాన్ని వారికి అందుబాటులో ఉంచాలన్నారు. సెన్సస్ డాటాను లింక్డ్ ఇన్, నౌకరీ. కామ్, జాబ్ ఎక్స్ తదితర సంస్థలకు అనుసంధానిస్తే ఆయా ఏజన్సీల ద్వారా కూడా ఉద్యోగావకాశాలు లభిస్తాయమని మంత్రి తెలిపారు. ఉద్యోగార్థుల కచ్చితమైన సమాచారం కోసం పీఎఫ్, ఈఎస్ఐ, జీఎస్టీ వంటి శాఖల సమాచారాన్ని కూడా ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్కిల్ డెవలప్ స్పెషల్ ప్రాజెక్టులపైనా మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. ట్రైన్ అండ్ హైర్ ప్రాతిపదికన వివిధ యూనివర్సిటీల్లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఐబిఎం, మైక్రోసాఫ్ట్ కంపెనీలు అంగీకారం తెలిపినట్లు అధికారులు తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (న్యాక్) ఆధ్వర్యంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుచేసి, నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి సూచించారు. దీనిపై ఇప్పటికే ఎల్ అండ్ టి సంస్థతో చర్చలు జరుపుతున్నట్లు అధికారులు వివరించారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ కార్యకలాపాలు జరగనున్నందున నిర్మాణరంగానికి సంబంధించిన కంపెనీలను రప్పించి శిక్షణ ఇప్పించాలని మంత్రి సూచించారు. ఓంక్యాప్ ద్వారా విదేశాల్లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో యువతకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. ముఖ్యంగా జర్మనీలో నర్సింగ్ స్టాఫ్ కు డిమాండ్ ఉన్నందున ఆ లాంగ్వేజ్ లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణ ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాలసీకి లోబడి అమరావతిలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూడా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## మీకు న్యాయం జరిగేలా చూస్తా

-మొదటిపేజీ తరువాయి

జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

పెదకూరపాడు, తాడికొండ ఎమ్మెల్యేలు భాష్యం ప్రవీణ్, శ్రావణ్ కుమార్, కర్లపూడి, పెదపరిమి, తాడికొండ, నిడుముక్కల గ్రామాల రైతులు సమావేశానికి హాజరైయ్యారు. అమరావతి మీదుగా వెళ్లే కొత్త రైల్వే లైన్ పరిధిలో ఆయా గ్రామాలు ఉన్నాయి.

## వైసీపీలో జంపింగ్స్ ఆగేదెన్నడు

**విజయవాడ :** ఎన్నికల్లో పరాజయం తర్వాత ఏ పార్టీకి అయినా సమస్యలు వస్తాయి. కొంత మంది నేతలు వెళ్లిపోతారు. అయితే వారికి భవిష్యత్ పై ఆశలు కల్పించి పార్టీ మారకుండా చేసుకునేలా ఆ పార్టీ పెద్దలు ప్రయత్నించాల్సి ఉంది. వైఎస్ఆర్‌సీపీకి ఎమ్మెల్సీలు వరుసగా రాజీనామా చేస్తున్నా వారికి సర్ది చెప్పేందుకు పెద్దగా ఎవరూ ప్రయత్నించడం లేదు. ఏరి కోరి పార్టీలోకి తీసుకు వచ్చిన నేతలు కూడా పదవులకు కూడా రాజీనామాలు చేసి వెళ్తున్నారు. ఈ ట్రెండ్ ఇలా కొనసాగితే రాబోయే రోజుల్లో మరింత ఎక్కువగా వలసలు ఉంటాయని భావిస్తున్నారు. వైసీపీకి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ రాజీనామా చేశారు. ఆయనను టీడీపీ నుంచి ప్రత్యేకంగా పదవి ఆఫర్ చేసి మరీ వైసీపీలో చేర్చుకున్నారు. తీరా ఇప్పుడు పార్టీ ఓడిపోయే సరికి పదవికి కూడా రాజీనామా చేసి వెళ్లిపోయారు. ఆయన జనసేనతో టచ్ లోకి వెళ్లారని అంటున్నారు. వైసీపీకి ఇప్పటికి ముగ్గురు రాజ్యసభ ఎంపీలు, నలుగురు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేశారు. ఇంకా చాలా మంది దారిలో ఉన్నారని అంటున్నారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు తీసుకున్న కొన్ని నిర్ణయాలు, చర్యల వల్ల ఇప్పుడు తాము నిండా మునిగిపోయే పరిస్థితిలో ఉన్నామని అనుకుంటున్న ఎక్కువ మంది నేతలు తమ దారి తాము చూసుకునేందుకు రెడీ అవుతున్నారు. వీరిలో అత్యంత సీనియర్లు కూడా ఉన్నారని వైసీపీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. సిక్కోలు నుంచి నెల్లూరు వరకూ చాలా మంది సీనియర్లు నోరు తెరవడం లేదు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలలో అత్యధిక మంది తమ దారి తాము చూసుకునేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేసుకుంటున్నారని.. మూడు కూటమి పార్టీల్లో ఎక్కడ చాన్స్ వచ్చినా చేరిపోయేందుకు రెడీ అంటున్నారని వైసీపీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## విజయ్‌పాల్‌ను గుంటూరుకు తరలించిన పోలీసులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

గుంటూరు జిల్లా నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో నమోదు కాబడిన కేసులో ఏ4 ముద్దాయి సీఐడీ విశ్రాంత అదనపు ఎస్పీ ఆర్ విజయ్‌పాల్‌ను విచారణ ముగిసిన అనంతరం మంగళవారం రాత్రి 09.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో అరెస్ట్ చేసి రాత్రి తాలూకా పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగింది. (తరువాయి 4లో...)

# ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా పరిశీలకులు ఏ సూర్య కుమారి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ఫోటో ఓటర్ల జాబితాను ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా పక్కాగా రూపొందించడంలో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా పరిశీలకులు ఏ సూర్య కుమారి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా పరిశీలకులు ఏ సూర్య కుమారి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలిసి ఎస్ఎస్ఆర్-2025 ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ఈఆర్ఓలు, నోడల్ అధికారులతో, రాజకీయ పార్టీల ప్రతినిదులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుచున్న 2025 ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు సూర్య కుమారి మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా ఎంతో కీలకమైనదని అటువంటి జాబితా రూపకల్పనలో ఎటువంటి తప్పులకు తావులేకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు పకడ్బందీగా ఓటర్ల జాబితా పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో 18-20 సంవత్సరాల వయస్సు కలిగిన యువతను ముఖ్యంగా డిగ్రీ కళాశాల విద్యార్థులను నూతన ఓటర్లుగా చర్పించడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఓటర్ నమోదు ఫారాలు విద్యార్థులకు అందుబాటులో వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ల జాబితాలో లాజికల్, డెమోగ్రాఫికల్ పొరపాట్లు ఉంటే వాటిని పూర్తిస్థాయిలో సవరించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా కార్యక్రమంలో ఓటర్ల తొలగింపు సమయంలో ఒకటికి రెండుసార్లు క్షుణంగా పరిశీలించాలన్నారు. ఓటర్ కార్డుకు ఆధార్ మ్యాపింగ్ ప్రక్రియ వంద శాతం పూర్తీ చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఓటర్ల జాబితా తయారీ సమయంలో ఇపి రేషియో, జండర్ రేషియో అంశాల్లో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించుకోవాలన్నారు. ఓటరుగా నమోదు, సవరణకు అర్హులైన వారు ఎవరైనా సరే ఫారం 6, 7, 8 ధరఖాస్తు ఫారాలను భర్తీ చేసి అందజేయాలన్నారు. రానున్న నెల రోజుల సమయంలో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బిఎల్ఓ లతో ఇఆర్ఓలు సమావేశం నిర్వహించాలని చెప్పారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబిత రూపకల్పనకు బిఎల్ఓల సేవలను వినియోగించు కోవాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయపక్షాల ప్రతినిధులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. రాజకీయపక్షాల ప్రతినిధులు కూడా బూత్ స్థాయిలో ఏజెంట్స్ ను నియమించుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడూతూ జిల్లాలో ఒక పార్లమెంట్ నియోజకవర్గం, 8 అసెంబ్లీ నియోజవర్గాలు, 8 మంది ఇఆర్ఓలు ఉన్నారన్నారు. ఓటరు జాబితాకు సంబంధించి అక్టోబరు 29 నాటికి 18,19,566 మంది ఓటర్లుగా నమోదైవుందన్నారు. వారిలో 9,06,234 మంది పురుషులు ఉండగా 9,13,218 మంది మహిళలు, 114 మంది ఇతరులు ఉన్నారన్నారు. జిల్లాలో 2,183 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వాటన్నింటిని పరిశీలించడం జరిగిందన్నారు. 2025 ఓటర్ల జాబితా సవరణ షెడ్యుల్ ప్రకారం ఓటర్ నమోదు ప్రక్రియను చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో 2025 ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఈ నెల నవంబర్ మాసంలో 9,10,23,24 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. డిశంబరు 24 నాటికి క్లైయిమ్ లు అభ్యంతరాలను పరిష్కరించడం పూర్తిచేస్తామన్నారు. తుది జాబితాను 2025 జనవరి 6 వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. జిల్లాలో తీసుకున్న ప్రత్యేక కార్యక్రమాలు ద్వారా 18-19 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేస్తున్నామన్నారు. వంద శాతం ఆధార్ మ్యాపింగ్ (తరువాయి 4లో...)



# సెక్షన్ 83 కింద అక్రమ కట్టడాలన్నీ కూల్చివేస్తాం

## విలేకరుల సమావేశంలో దేవాదాయ శాఖ ఈఓ లీలా కృష్ణ స్పష్టం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 27)



పొదిలి పరిధిలోని నిర్మ మహేశ్వర స్వామి, పోలేరమ్మ, పొదిలమ్మ, పృదూలగిరి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానాల భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరిచిన జీవో నెంబర్ సెక్షన్ 83 కింద నోటీసులు జారీ చేసి అక్రమ కట్టడాలను కూల్చి వేస్తామని పొదిలి దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లీలా కృష్ణ బుధవారం నిర్మామహేశ్వర స్వామి ఆలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలియజేశారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి చెందిన సర్వేనెంబర్ 424/2లో 3:26సెంట్లు భూమిలో గోశాలలో నిర్మించిన అక్రమ కట్టడాలకు సంబంధించి నోటీసులు జారీ చేశామన్నారు. నెల రోజుల్లో గోశాలలోని అక్రమ కట్టడాలు అన్నిటిని కూల్చివేస్తామని ఈఓ లీలా కృష్ణ తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ దేవాదాయ శాఖ భూములను ఎంతటి వారు ఆక్రమించుకున్నా సరే నోటీసులు జారీ చేసి ఆ భూములను స్వాధీనం చేసుకోమని ఆదేశాలు ఇచ్చారని ఈవో చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు, ఎస్పీలకు కూడా ఆదేశాలు వచ్చాయని లీలా కృష్ణ స్పష్టం చేశారు. చట్టం తన పని తన చేసుకుని పోతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన యాక్ట్ ప్రకారం మా ప్రాణాలను సైతం అడ్డుపెట్టి అక్రమ కట్టడాలని కూల్చివేస్తామని కూడా ఈవో తెలియజేశారు. ఇప్పటివరకు పలు ఆలయాలకు సంబంధించి మేము గుర్తించిన అక్రమ కట్టడాలు పొదిలమ్మ దేవస్థానంలో 104 గృహాలను, పోలేరమ్మ అమ్మవారి స్థలంలో 54 గృహాలు, నిర్మ మహేశ్వర స్వామి ఆలయానికి చెందిన భూమిలో 15 గృహాలు, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి చెందిన భూమిలో గోశాల నిర్మాణాలను, త్వరలోనే నోటీసులు జారీ చేసి కూల్చివేస్తామని వివరించారు. పలువురు విలేకరులు పొదిలి పట్టణంలో ఆక్రమణలో ఉన్న అన్ని ఆలయాలకు సంబంధించిన భూములలో అక్రమ కట్టడాలు అన్నిటిపై చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించగా అందుకు ఈవో లీలా కృష్ణ స్పందిస్తూ అంచలంచెలుగా అన్నిటి పై చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ సంబంధించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు సహకారంతో అన్ని ఆలయ భూములను స్వాధీనం పరుచుకుంటామని ఈవో తెలిపారు.

# ఆర్టీవో ఆఫీసర్ అంటూ వాహనదారుడికి ఫైన్

## నిజమైన ఆర్టీవో రావడంతో పరార్

## కేసు నమోదు చేసిన ఉలవపాడు ఎస్ఐ బాలకృష్ణ

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 27)

ఈ నెల 27వ తేదీన తెల్లవారుజామున 05:00 గంటల సమయంలో కుమ్మరి బాలకృష్ణ తండ్రి రమణయ్య, వయస్సు 39 సంవత్సరాలు, కులం యాదవ, పాత సింగరాయకొండ గ్రామం అను అతను తన ట్రాక్టర్‌ను తీసుకొని ఉలవపాడు మండలంలోని సుబ్బరాయుడు సత్రం గ్రామానికి వెళ్లి మామిడి రైతుల వద్ద ట్రాక్టర్‌లో మామిడికాయలు లోడు చేసుకుని కందుకూరు మండలంలోని కోవూరు గ్రామం నందు ఉన్న ఫ్యాక్టరీ వద్దకు వెళుతూ ఉండగా మార్గమధ్యంలో ఉలవపాడు మండలంలోని ఎన్‌హెచ్ 16 రాజుపాలెం జంక్షన్ వద్ద ఉన్న సాయిబాబా గుడి దాటిన తర్వాత షుమారు ఉదయం 11:40 గంటల సమయంలో కావలి నుండి ఒంగోలు వైపు వెళ్ళు మార్గంలో ఒక గుర్తు తెలియని కారు బాలకృష్ణ ట్రాక్టర్‌కు అడ్డుగా వచ్చి ట్రాక్టర్‌ను పక్కకు ఆపమని చెప్పగా, కుమ్మరి బాలకృష్ణ కారు వద్దకు రాగా కారు ముందు అద్దం మీద ఆర్టీవో అని రాసి ఉన్నది. కారులో ఇద్దరు వ్యక్తులు కూర్చొని ట్రాక్టర్ నందు లోడ్ ఎక్కువగా ఉన్నది. జరిమానా రూ.15,000లు కట్టాలి అని బాలకృష్ణకు చెప్పగా నేను అంత కట్టలేను అని వారితో చెప్పగా దానికి తిరిగి వారు సరే రూ.3,000లు కట్టమని చెప్పినారు. వారి వద్ద గల స్కానర్ చూపించగా తాను రూ.3,000 తన యొక్క ఫోన్ పే ద్వారా స్కాన్ చేశానన్నారు. అదే సమయంలో కందుకూరు ఆర్టీవో తన సిబ్బందితో సదరు ప్రదేశం వద్దకు రాగా వారిని చూసి కారు యొక్క డోర్స్ లాక్ చేసుకున్నారు. అక్కడ నుండి వేగంగా వారి కారులో వెళ్లిపోయారు. ఎన్‌హెచ్ 16 హైవే పై వాహనాలు ఆపి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని కుమ్మరి బాలకృష్ణ తెలుసుకొని తగు చర్య నిమిత్తం ఉలవపాడు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు ఇవ్వడమైనది. ఉలవపాడు ఎస్ఐ బాలకృష్ణ ఇచ్చిన రిపోర్ట్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విజయ్‌పాల్‌ను గుంటూరుకు తరలించిన పోలీసులు



అనంతరం వైద్య పరీక్షలు చేయించి బుధవారం మధ్యాహ్నం అతన్ని బుధవారం గుంటూరు కోర్ట్ నందు హాజరు పరుచుటకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఒక సీఐ, సిబ్బందితో పటిష్ట ఎస్కార్ట్ నడుమ గుంటూరుకు పంపారు.



# ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి



ప్రక్రియ పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవిన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి ఆర్డీఓలు, లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, వరకుమార్, వెంకట శివరామిరెడ్డి, ఎం వెంకట సత్యనారాయణ, ఎఈఆర్ఓలు, వైసీపీ ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రసూల్, బీజేపీ ప్రతినిధి బసినేపల్లి రాజశేఖర్, గుర్రం సత్యం, సిపిఎం రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, నవంబర్ 27)

మద్దిపూడి గీతాంజలి పాఠశాలలో జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల గురించి, డ్రగ్స్ అవేర్నెస్ గురించి ఉమెన్ సేఫ్టీ గురించి, రోడ్డు ప్రమాదాల గురించి అవేర్నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించడం జరిగింది. క్రమశిక్షణ,మాదకద్రవ్యాలు, ట్రాఫిక్, బాల్యవివాహాలు, చదువుల పై ఉండవలసిన శ్రద్ధ, రోడ్డు ప్రమాదాలు వంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు యస్సై రమేష్ బాబు. ప్రతి ఒక్కరు విద్యారంగంలో విద్యార్థులు రాణించాలని, ఎటువంటి చెడు అలవాట్లకు విద్యార్థులు పాల్పడవద్దని చదువు, ఆటలపై శ్రద్ధ పెంచుకోవాలని కార్యక్రమంలో విద్యార్థుల ఉద్దేశించి ఎస్ఐ రమేష్ బాబు సూచించారు. ఆయనతో పాటు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన హోమ్ గార్డ్ సతీమణికి కారుణ్య నియామక పత్రం అందజేత



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 27)

మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఈ నెల 10వ తేదీన మరణించిన హోమ్ గార్డ్ పి శ్రీను సతీమణి పి కాశమ్మకి కారుణ్య నియామకం క్రింద హోమ్ గార్డ్ ఉద్యోగం కల్పిస్తూ నియామకపత్రాన్ని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మరణించిన హోమ్ గార్డ్ యొక్క కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని, పోలీసులు ప్రజలకు మధ్య వారధుల్లా విధులు నిర్వహిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోలీసు శాఖ వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి, హోమ్ గార్డ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 28న కవన విజయం సాహిత్య రూపకం ప్రదర్శన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, విజయవాడ వారి ఆధ్వర్యంలో ఈనెల 28 తేదీన గురువారం ఉదయం 11గంటలకు విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో కల్పనాకర్త స్వర్గీయ డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు రూపొందించిన కవనవిజయం 506 వ ఆధునిక సాహిత్య రూపకం ప్రదర్శన జరుగుతోందని నిర్వాహకులు డా నందనవనం శివ కుమార్,నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణలు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ప్రయోక్తగా డా భూసురపల్లి వెంకటేశ్వర్లు, ప్రబంధకవిగా సిహెచ్ ఏడుకొండలు, భావకవిగా యన్‌వి ప్రసాద్, అభ్యుదయకవిగా కప్పగంతు జయరామయ్య, దిగంబర కవిగా డాక్టర్ నూనె అంకమ్మరావు, విప్లవకవిగా ఈదుమూడి ఆంజనేయులు, సినీ కవిగా కసుకుర్తి శ్రీనివాసరావు, దళిత కవిగా డాక్టర్ బీరం సుందరరావు, నవలా రచయిత్రిగా ఈదుమూడి జయంతి, స్త్రీ వాద కవయిత్రిగా తేళ్ళ అరుణ, ప్రజాకవిగా నూకతోటి శరత్ బాబు, క్లార్క్ సూర్యారావుగా బత్తుల బ్రహ్మారెడ్డి, తదితరులు పాత్రధారులుగా ఉంటారని, సభా పరిచయం డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, కళాకారులు అందరూ విరివిగా పాల్గొని సభను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

## జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలను పక్కాగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధం కావాలి

సోమశిల ప్రాజెక్టు ఈఈ మల్లికార్జున





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 27)

జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలను పక్కాగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధం కావాలని సోమశిల ప్రాజెక్టు ఈఈ మల్లికార్జున అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలక్షన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ, పోటీలో నిలిచిన అభ్యర్థి, ఏకగ్రీవంగా ఎంపికైన అభ్యర్థి ప్రకటన మొదలైన అంశాలకు సంబంధించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఇ అంకమ్మరావు, పలువురు డిఇలు, ఏఇలు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

## టిడ్కో కాలనీలో ఖాళీ స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 27)

నెల్లూరు వేంకటేశ్వరపురం ఫేజ్ 1 టిడ్కో కాలనీలో ఖాళీ స్థలాలను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ హెచ్చరించారు. టిడ్కో కాలనీ సమీపంలో ఖాళీ స్థలాలను ఆక్రమించి వివిధ మతములుకు చెందిన ప్రార్థనా స్థలములను అనుమతి లేకుండా నిర్మాణములు చేపట్టిన విషయమై వార్తా పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులతో మాట్లాడి తక్షణమే ఆక్రమణలను తొలగించారు. మున్ముందు ఎవరైనా ఈ విధముగా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# పంచాయితీ నుండి పార్లమెంటు వరకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించండి

## జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 27)

వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సదర్భంగా ప్రకాశం జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి వికలాంగుడికి సింగిల్ రేషన్ కార్డు మంజూరు చేయాలి, ప్రభుత్వ బంజర్ భూమిలో తొలి ప్రాధాన్యత వికలాంగులకు ఇవ్వాలి ప్రతి వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలి. వికలాంగుల కార్పొరేషన్ కు 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలని జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య కోరారు. 60 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి





వికలాంగుడికి సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. 2016 వికలాంగుల హక్కుల చట్టమును అమలు చేయాలన్నారు. వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టా ఇచ్చి పక్క గృహం మంజూరు చేయాలి పంచాయితీ నుండి పార్లమెంటు వరకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించండి.తమ డిమాండ్ల పరిష్కారం కోసం యర్రగొండపాలెం తహశీల్దార్ బాల కిషోర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి కనమాల కోటేశ్వరరావు గౌరవ అధ్యక్షులు చేదూరి సుధాకర్ వెంకటనారాయణ బ్రహ్మారెడ్డి నాసర్ వలి శ్రీను వెంకటేశ్వర్లు వికలాంగులు పాల్గొన్నారు.

# తబ్ లి గ్ ఈజ్ తి మాకు పూర్తి సహకారం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే తబ్ లి గ్ ఈజ్ తి మా కార్యక్రమానికి తమ వంతు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. నగరంలోని ఐటిఐ కళాశాల గ్రామంలో ఈజితిమా కార్యక్రమ వివరాలపై బ్రోచరావిష్కరించి మత పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నగరంలోని మార్కెట్ యార్డులో ఈజితిమా ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని, అదే విధంగా మరల2025జనవరి 9 ,10, 11 తేదీలలోప్రకాశం, నెల్లూరు జిల్లాకు చెందిన ముస్లిం సోదరులుఈ పండగ జరుపుకుంటున్నారని ఈ కార్యక్రమానికి హాజరయ్య ముస్లిం సోదరులందరకు అన్ని వసతులు కల్పించి సహాయ , సహకారాలు అందిస్తామని అన్నారు. రెండు జిల్లాల నుంచి వచ్చే ముస్లిం సోదరులకుఅన్ని వసతులు కలిపించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూద్దామని అందుకు సంబంధించి ఈ కార్యక్రమానికి సంబంధించిన కమిటీలు వేసుకొని ఒక ఆరుగురుతో కూడిన కమిటీ అధికారులతోటి కలిసే విధంగా ఈ కమిటీ ఉంటుందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లింమైనార్టీ సంఘ నాయకులు కపిల్ భాష,మత పెద్దలు మిక్యా ర్ భాష,మహబూల్లా,హమీద్,జిలాని, నగరపాలక సంస్థ కమిషనర్ కె. వెంకటేశ్వరరావు,మాజీ ఏఎంసి చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, పాండురంగారావు,మత పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





# జిల్లా కలెక్టర్ చొరవతో సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు

## సురక్షితంగా కృష్ణపట్నం చేరిక

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 27)

సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులను సురక్షితంగా కృష్ణపట్నం పోర్టుకు చేరారని నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పేర్కొన్నారు. సముద్రంలోకి వెళ్ళిన జిల్లాకు చెందిన 9 మంది మత్స్యకారులు మెకనైజడ్ బోట్‌లో వేటకు వెళ్లగా, ఇంజను పాడవటంతో వాకాడు మండలం దుగరాజపట్నం దగ్గర సముద్రంలో 14 కిమీ దూరంలో ఆగిపోయింది. జాలర్ల నుంచి అందిన సమాచారం మేరకు నేవీ, కోస్ట్ గార్డు, మత్స్య శాఖ అధికారులను అప్రమత్తం చేసి మత్స్యకారులను రక్షించి సురక్షితంగా ఒడ్డుకు చేర్చామన్నారు.

# అక్రమ కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదు

## వైసీపీ ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్రమ కేసుల పరంపర కొనసాగుతుందని వైసీపీ ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబు అన్నారు. ఒంగోలులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నాయకులు మాట్లాడుతూ బాధిత బాలిక కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యాన్ని కల్పించేందుకు వెళ్లిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై ఓటమి నేతలు తప్పుడు కేసులు బనాయించారని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి అక్రమ కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు, పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ నగిరికంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలిక తండ్రి స్వయంగా పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేశారు అని తెలిపారు. లైంగిక వేధింపులకు గురైన బాలిక కుటుంబాన్ని ఒక ప్రజా ప్రతినిధిగా పరామర్శించడం తప్ప అని ప్రశ్నించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన తాము న్యాయ పరంగా పోరాడతామని అన్నారు. ఈ సమావేశంలో సిటి ప్రెసిడెంట్ కటారి శంకర్,బోట్ల సుబ్బారావు,కటారి ప్రసాద్,చావలి శివ ప్రసాద్, మీరావలీ, కుట్టుబోయిన కోటి, భూమిరెడ్డి రవనమ్మ, విజయ లక్ష్మి, లీగల్ సెల్ టౌన్ ప్రెసిడెంట్ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కటారి రాజు వర్ధంతి వేడుకలు

## కుమారుడు భరత్ చంద్ర ఆధ్వర్యంలో కటారి రాజు ఆరోవ వర్ధంతి వేడుకలు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 27)

పొదిలి రాజు హాస్పిటల్ వీధిలో డాక్టర్ కటారి రాజు 6వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఆర్ఎంపి, పిఎంపి సంఘం ఉపాధ్యక్షులు, మాజీ ఎంపిటిసి సభ్యులు డాక్టర్ ఇమాంసా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కటారి రాజు వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని అన్నదానం ప్రారంభించారు. పొదిలి ప్రాంత ప్రజలకు డాక్టర్ కటారి రాజు చేసిన సేవలు మరువలేనివి అని డాక్టర్ ఇమాంస తెలిపారు. కటారి రాజు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కటారిచిన్న రాజు, కటారి సుబ్బారావు, కటారి విజయ్, మస్తాన్, సందాని భాష, నాసర్ వలి, సూర్య ల్యాబ్ నరసింహారావు, కటారి రాజు అభిమానులు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# వైఎస్ జగన్‌ను కలిసిన తమ్మినేని

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 27)

మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని బుధవారం తాడేపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో కనిగిరి మున్సిపాలిటీ యువనాయకలు తమ్మినేని ఉమాశంకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తనకు ఈ అవకాశం కల్పించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణయాదవ్ అన్నకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు వాటర్ క్యాన్లు, తివాచీలు అందజేత





(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, నవంబర్ 27)

సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో గల కుమ్మరిపాలెం అంగన్వాడి కేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగిన బాల్యవివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో పేర్ణమిట్ట మాజీ ఉప సర్పంచ్, టిడిపి నాయకులు కరిచేటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 13 అంగన్వాడీ కేంద్రాలకు వాటర్ క్యాన్లు,తివాచీలను, స్వచ్ఛందంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే మాధురి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి పేర్ణమిట్ట హాయ్ సిరి సూపర్వైజర్ జి.రమ అధ్యక్షత వహించారు. పేర్ణమిట్ట పరిధిలోని సరలా దేవి నగర్, కమ్మ పాలెం, దామచర్ల కాలనీలకు మరొక మూడు అంగన్వాడి కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాధురిని టిడిపి నాయకులు కరి చేటి శ్రీనివాసరావు, తన్నీరు వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీనివాసరావు, మట్టిగుంట చిరంజీవి, కైలా వెంకట్రావులు ఈ సందర్భంగా కోరారు. పేర్నమిట్టలో అంగన్వాడీ కేంద్ర భవనాలకు స్థలాలను మంజూరు చేయిస్తామని, వాడి కొత్త భవనాలను నిర్మింప చేయాలని టిడిపి నాయకులు కరిచేటి శ్రీనివాసరావు జిల్లా పిడి మాధురిని కోరారు. అంగన్వాడీ కేంద్రాలు అభ్యున్నతకు తనవంతుగా కృషి చేస్తానని టిడిపి నాయకులు కరిచేటి శ్రీనివాసరావు తన ప్రసంగంలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధికి తాను తప్పక కృషి చేయనున్నట్టు కరిచేటి శ్రీనివాసరావు వెల్లడించారు. ఆరు నుంచి 18 సంవత్సరాల లోపు యువతీ యువకులు తప్పక విద్యనభ్యసించాలని జిల్లా స్త్రీ , శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ మాధురి తన ప్రసంగల్లో వెల్లడించారు. 18 సంవత్సరాల లోపు గల మహిళలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వివాహలు చేయవద్దని పిడి మాధురి పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎన్నో వసతులను, సౌకర్యాలను కల్పిస్తున్నట్టు ఆమె తెలిపారు. విద్యార్థులను సెల్ఫోన్ కు దూరంగా ఉంచాలన్నారు. కలిగే నష్టాలు అధికంగా దీనివల్ల ఉంటాయన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నేర చరిత్రకు విద్యార్థులను దూరంగా ఉంచాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న మంచి పౌష్టికాహారాన్ని తల్లులు గర్భవతులు, చిన్నారులు తీసుకోవడం ద్వారా వారి ఆరోగ్య సంరక్షణ కలుగునన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల అభ్యున్నతకు పాటుపడుతున్న దాత టిడిపి నాయకులు కరిచేటి శ్రీనివాసరావును జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖప్రాజెక్ట్ డైరెక్టర్ మాధురి, సిడిపిఓ ఫణి రాజ్ కుమారి, సూపర్వైజర్ రామ, ఐ టి సి ప్రతం జిల్లా కోఆర్డినేటర్ వెంకటలక్ష్మి తదితరులు టిడిపి నాయకులు కరిచేటి శ్రీనివాసరావును సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా 13 మంది గర్భవతులకు శ్రీమంతా కార్యక్రమాన్ని నిర్వహించారు కుమ్మరిపాలెం, శాంతినగర్, పెర్ణమిట్ట 5 నెంబర్ అంగన్వాడీ కేంద్రాలకు తమ్మవరపు రమణమ్మ,, దేవీలు స్టీల్ ప్లేట్స్ గ్లాస్ లను పంపిణీ చేశారు బాల్య వివాహాలు కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. మొదట బాల్య వివాహాలు నివారణపై పెర్ణమిట్ట లో సూపర్వైజర్ రమ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తన్నీరు వెంకటేశ్వర్లు, పబ్లిశెట్టి శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, కైలా వెంకట్రావు, మట్టి కుంట చిరంజీవి అంగన్వాడి, సచివాలయం, ఆరోగ్యశాఖ సిబ్బంది, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు. కుమ్మరిపాలెం, శాంతినగర్, పెర్ణమిట్ట 5వ నెంబర్ అంగన్వాడి కేంద్రం లు ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై పలువురు ఈ సందర్భంగా తల్లులకు వివరించారు.

# బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంపై అవగాహన

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 27)

బాల్ వివాహ్ ముక్త్ భరత్ ప్రచారంలో భాగంగా రాష్ట్ర,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, న్యాయమూర్తి కె భరత్ చంద్ర నేతృత్వంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహంలో బాల్య వివాహ రహిత భారతదేశం కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ ఛైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ భారతదేశంలో బాల్య వివాహాలను అంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సాహసోపేతమైన అడుగు ముందుకు వేసిందని అన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు 'బాల్ వివాహ ముక్త్ భారత్' ప్రచారాన్ని ముందుకు తీసుకోని వెళ్లాలని అన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా బాలల బంగారు భవిష్యత్ కొరకు శ్రీకారం చుట్టిన బంగారు బాల్యం పై అవగాహన కలిగించారు. బాల్య వివాహాలకు ముగింపు పలికి బాల్య వివాహ రహిత భారతదేశం, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్, బాల్య వివాహ రహిత ప్రకాశంను నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాల నారాయణ మాట్లాడుతూ బాలలందరు చదువుకొని భవిష్యత్ కు పునాదులు వేసుకోవాలని విద్యా హక్కు చట్టం పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాల వలన జరిగే అనార్ధాలు, నష్టాలు గురించి వివరించి బాల్య వివాహల నిషేధ చట్టం 2006పై అవగాహన కలిగించారు. అనంతరం బాల్యవివాహాల రహిత భారతదేశం కోసం బాల్య వివాహలకు ముగింపు పలుకుతాం అని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు చంద్ర కుమారి, జయంతి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.






# మహిళా ఉత్పత్తుల అమ్మకాల కోసం అర్బన్ మార్కెట్‌కు విశేష స్పందన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

రెండో రోజు అద్దంకి బస్టాండ్ సమీపంలో డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాల కోసం ఏర్పాటు చేసిన అర్బన్ మార్కెట్ ను పీడీ మెప్మా తేళ్ల. రవికుమార్, యూనియన్ బ్యాంకు రీజినల్ డెప్యూటీ హెడ్ శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ సాంబశివరావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘ మహిళలకు బ్యాంకులు రుణపరపతి కోసం ఎన్నో మెరుగైన పథకాలను అమలు చేస్తున్నాయి. ఇటువంటి తరుణంలో మహిళలు ఆర్థికాభివృద్ధివైపు, సుస్థిర జీవనోపాధుల, ఉత్పత్తి రంగాలలో రాణించాలని అభిప్రాయపడ్డారు. వారు ప్రదర్శించిన ఉత్పత్తులను చూసి సంతోషాన్ని వ్యక్తం చేసి, ఇంకా మెరుగైన, ప్రయోజనకరమైన ఉత్పత్తులు మీ నుండి రావాలని కోరారు. ఇందులో డ్వాక్రా ఉత్పత్తులను 1) కథ 2) వస్త్ర 3) ఆభరణ 4) ఆహా అని నాలుగు రకాలుగా వర్గీకరించి నాణ్యమైన ఉత్పత్తులు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం జరిగిందని సిటీ మిషన్ మేనేజర్ జి.కల్పన, టీ ఈ జయకుమార్, సంతోషకుమార్ తెలిపారు. ప్రతి నెలలో రెండు రోజులు నిర్వహించే మెప్మా అర్బన్ మార్కెట్ ను ఒంగోలు నగర ప్రజలు దర్శించాలని, కొనుగోలు చేయాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల. రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవి కుమార్‌తో పాటు యూనియన్ బ్యాంక్ అధికారులు శ్రీనివాసరావు, సాంబశివరావు, టీఈ ఎన్ జయ కుమార్, టీఈ డి సంతోష్ కుమార్, సిటీ మిషన్ మేనేజర్ జి కల్పన, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ ఆర్గనైజర్‌లు, డ్వాక్రా ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలకు ముగింపు పలుకుదాం బాలల హక్కులను కాపాడుదాం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 27)



బాల్య వివాహాల రహిత భారతదేశం నిర్మాణంకు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన "బాల్ వివహ్ విముక్త్ భరత్" కార్యక్రమాన్ని బుధవారం ఆన్‌లైన్‌లో ప్రజలు అందరూ వీక్షించారు. అనంతరం కనిగిరి మండల బంగారు బాల్యం కమిటి ఆధ్వర్యంలో కనిగిరిలోని పీఎం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఎం ఎస్ ఆర్ బాలికల జూనియర్ కాలేజీ లో "బాల్ వివహ్ విముక్త్ భరత్" కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహ రహిత భారతదేశం కోసం బాలికల తో పాటు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బాల్యవాహాలకు ముగింపు పలుకుదాం అని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కనిగిరి మున్సిపాలిటీ ఛైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్, కనిగిరి మండల అభివృద్ధి అధికారి హనుమంతరావు మాట్లాడుతూ ఏం కావాలి రహిత ప్రకాశం కొరకు జిల్లా కలెక్టర్ తమీ మనచార్య గారు బంగారు బాల్యం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమాన్ని అందరూ సహకరించి విజయవంతం చేసి బాలలందరికి బంగారు భవిష్యత్తు అందిద్దామని తెలిపారు. సిడిపిఓ సరోజినీ మాట్లాడుతూ బాల్యవాహ వలన బాలికలకు శారీరకంగా మానసికంగా జరిగే నష్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి,ఎం ఎస్ ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి,కనిగిరి మండల సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్,సార్డ్స్ సంస్థ కమ్యూనిటీ సోషల్ వర్కర్ సలోమి,ఐ సిడిఎస్ సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు ఆధ్యాపకులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# దేవ సహాయం అంత్యక్రియలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు






(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, నవంబర్ 27)

ఎమ్మార్పీఎస్ కార్యకర్త జుట్టుకే ప్రేమ్ కుమార్ తండ్రి అకాల మరణం చెందటంతో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కో ఇంచార్జ్ జేపీ రాజు మాదిగ, మండల ఇంచార్జ్ పల్లె పోవు యోహాన్ మాదిగలు వారి అంత్యక్రయల్లో పాల్గొన్నారు. వివరాల్లోకి వెళితే వెలిగండ్ల మండలంలోని మోటుపల్లి గ్రామానికి చెందిన జుట్టుకే ప్రేమ్ కుమార్ తండ్రి జుట్టుకే దేవ సహాయం అకాల మరణం చెందటంతో ఆయన సంత్యక్రియ కార్యక్రమాలకు మండల ఉపాధ్యక్షులు పల్లె పోగు మోహన్ మాదిగ వీరే ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగినది. ముఖ్య అతిథులుగా కనిగిరి నియోజకవర్గ కో ఇన్చార్జ్ జెపి రాజు మాదిగ పాల్గొనడం జరిగినది. వారు మాట్లాడుతూ నిత్యం జాతి పట్ల ప్రవీణ్ కుమార్ శ్రమిస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని మోటిపల్లి గ్రామం తరపున ముందుకు సాగిస్తున్నందుకు ఆయన తండ్రి అయినా జుటికే దేవదానం మాదిగ అంత్యక్రియలు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెలిగండ్ల మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు పల్లె పోగు యోహాన్ మాదిగ మనోహర్ మాదిగ, ఏసేపు మాదిగ మొదలైన ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని అంత్యక్రియ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు అవగాహన

## ఏవో వెంకటేష్




(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, నవంబర్ 27)

మండలంలోని సన్నమూరు, అంకేపల్లి రెండు గ్రామాలల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలనుసరించి వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగిందని మద్రిపూడి మండల వ్యవసాయ అధికారి సి హెచ్ వెంకటేష్ తెలిపారు. వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలోనే అవగాహనతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ప్రస్తుత రబీ సీజన్ ఈ పంట నమోదు ప్రారంభం అయి ఉందని , రైతు తమ సాగు చేస్తున్న పంటలను గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈ పంట నమోదు చేయించుకొవాలని, అలాగే మీ సేవా కేంద్రం లేదా సి యస్ సి సెంటర్ నందు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన క్రింద ఈ పంట నమోదు చేయించుకున్న పంటలను పీఎం ఎఫ్ బి వై అర్హత కల్గిన పంటలకు రైతు వాటా ప్రీమియం చెల్లించి పంట భీమా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. అలాగే పీఎం కిసాన్ యన్ పి సి ఐ ఇనాక్టివ్ రైతులు బ్యాంకుల నందు ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు. అనంతరం కంది పంటలల్లో రైతులకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి, కంది పంటలల్లో రైతుల తెలిపిన సమస్యలను గుర్తించి చీడపీడ నివారణ చర్యలు తెలిపారు. అలాగే వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు వారు కూడా సంబందించిన సమాచారం రైతులకు అవగాహనా చేశారు. ఈ ముఖ్య కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడిపోగు తిరుపతమ్మ, పాలగుండ్ల భాస్కర్‌రెడ్డి, ముత్తముల వెంకటేశ్వరరెడ్డి, పి బలరాం, పి కిషోర్, బి రాయుడు, సన్నమూరు నాయకులు పారుమంచాల లకులు, యర్రంశెట్టి శ్రీను, మాకా కోటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి డేవిడ్, గ్రామ వ్యవసాయ సహాయకుడు ఈర్ల చిన్నబాబు, సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దోమలు లేని పట్టణంగా తీర్చి దిద్దేందుకు చర్యలు

## ప్రత్యేక చర్యలు చేపట్టిన శానిటరీ ఇన్స్‌పెక్టర్ నాయబ్ రసూల్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 27)

దోమలు లేని పట్టణంగా తీర్చి దిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు కనిగిరి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. బుధవారం కనిగిరి పట్టణంలోని పాతూరు ఎస్సీ పాలెం, తదితర ప్రాంతాల్లో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులచె ఫాగింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ పట్టణంలో దోమలు వ్యాప్తి వల్ల మలేరియా, డెంగ్యూ వంటి జ్వారాలు ప్రభాలకుండా ఉండేందుకు పట్టణ ప్రజలు తమ ఇండ్ల వద్ద , పరిసర ప్రాంతాలు పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, మురికి కాలువల్లో చెత్త వేయకుండా పారిశుధ్య కార్మికులు తమ ఇండ్ల వద్దకు వచనప్పుడు సహకరించలన్నారు. చెత్తను రోడ్లపై, ఖాళీ ప్రదేశాలలో కాలువల్లో వేయడం వలన మురికి నీరు ఆగిపోయి దుర్వాసన వచ్చే అవకాశ ముందన్నారు. తద్వారా డెంగీ, మలేరియా వంటి జ్వరాలు వచ్చే అవాకాశమున్నది. కావున పట్టణ ప్రజలు దోమల నివారణకు,దోమతెరలు వాడుకొని సాయంత్రం అవ్వగానే కిటికీలు, తలుపులు మూసివేయడం ద్వారా కొంత మేరకు దోమలు రాకుండా నివారించ వచ్చని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్ షిప్పుల మంజూరు పై మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

దేశంలో సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్ షిప్పులు మంజూరు, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో గత ఇదు సంవత్సరాలలో లబ్ధి పొందిన విద్యార్థులు, మంజూరుకాబడిన నిధులు, వారికి ఉద్యోగ అవకాశాల కల్పన గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యా శాఖ సహాయక మంత్రి, డాక్టర్ సుకాంత మజుందార్ సమాధానమిచ్చారు. దేశంలో సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు పలు స్కాలర్ షిప్ పథకాలను ప్రభుత్వం అమలు చేయుచున్నదని, వారి అర్హత ప్రమాణాలు, ఆర్థిక సహాయం కల్పన, పునరుద్దరణ అవసరాలు గురించి అన్ని వివరాలు ఉన్నత విద్యా శాఖ, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి, సమాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ, వైకల్యాల వ్యక్తుల సాధికారత శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ , మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలు విద్యార్థుల తల్లిదండ్రుల ఆదాయ పరిమితికి లోబడి ఆర్థిక సహాయం మంజూరుచేస్తాయని, గత ఐదేళ్లలో లబ్ధి పొందిన విద్యార్థులు, మంజూరుకాబడిన నిధులకు సంబందించిన సమాచారమంతయు (వెబ్ సైట్ లింక్స్) ఇంటర్నెట్ లో వుంచాబడినదని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, ఇతర వెనుకబడిన కులాల విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ఆదాయ పరిమితికి లోబడి పై సంస్థలు, శాఖలు, మంత్రిత్వ శాఖలు స్కాలర్ షిప్పులు మంజూరు చేస్తాయని తెలిపారు.

# జెడ్పీహెచ్ఎస్ భీమవరంలో ఘనంగా 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 27)

మండల పరిధిలోని భీమవరం జడ్పీ హై స్కూల్‌లో బుధవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞను, రాజ్యాంగ పీఠికను విద్యార్థులచే చెప్పించారు. ఉపాధ్యాయులు శ్రీధర్ మాట్లాడుతూ రాజ్యాంగం ఏ విధంగా ఏర్పడింది. భారత రాజ్యాంగం యొక్క విశిష్టతలను ప్రత్యేకతలను రాజ్యాంగ రచనా సంఘం చైర్మన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ రచనకు చేసిన కృషిని కొనియా డారు. ఉపాధ్యాయులు మేడికొండ భాస్కర్ మాట్లాడుతూ భారతదేశం యొక్క విభిన్న సంస్కృతులకు విభిన్న భాషలు విభిన్న జాతులు విస్తృతమైన భిన్నమైన సామాజిక అంశాలను ఆధారంగా చేసుకుని ఒక ప్రత్యేకమైన ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి దక్కిందని అంతటి మహెూన్నతమైన మహనీయుని మహనీయుని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకుని భారత దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్రను నిర్వహించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం వ్యాసరచన వకృత్వ క్విజ్ పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులను అందించడంతోపాటు విద్యార్థులకు మిఠాయిలను పంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, ప్రసాద్, మస్తాన్ వలి, హేమలత, మేడం సుబ్బారావు, సిబ్బంది బుజ్జయ్య పాల్గొనగా కార్యక్రమాన్ని మేడికొండ భాస్కర్ పర్యవేక్షించారు.



# ఏసు రాజును వేధిస్తున్న అధికారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## అశోక్ సింహ యాదవ్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, నవంబర్ 27)

మాచర్ల నియోజకవర్గం తాళ్లపల్లి గ్రామ సచివాలయ సర్వేయర్ ఏసు రాజుపై వేధింపులకు గురిచేస్తున్న తాళ్లపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ పై తగిన చర్యలు తీసుకోవాలని యాదవ్ ఉత్థాన్ సమితి భారత్ ఏపీ సంఘ జిల్లా అధ్యక్షులు మున్నా అశోక్ సింహ యాదవ్ కోరారు. పట్టణంలోని స్థానిక యాదవ్ సంఘ కార్యాలయంలో అశోక్ సింహ యాదవ్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాచర్ల మండల పరిధిలోని తాళ్లపల్లి గ్రామ సచివాలయంలో సర్వేయర్ గా పని చేస్తున్న కేసబోయిన ఏసు రాజును కులం పేరుతో దూసిస్తూ, తనపై వత్తిడికి గురిచేస్తు, ఏసు రాజు అనే పేరు పెట్టుకున్నడాని తనను చులకనగా చూస్తూ వేధిస్తున్న ఆ సెక్రటరీ పై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఆ సెక్రటరీ గతంలో కూడా ఒక మహిళ ఉద్యోగి పై అసభ్యంగా ప్రవర్తించిన దాఖలాలు ఉన్నాయని, ఆ సచివాలయంలో పని చేస్తున్న ఉద్యోగులను అధికారులు విచారించాలని కోరారు. యాదవుల పై దాడి చేసిన, కులం పేరుతో దూషించినా సహించే ప్రసక్తేలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల కోసం ప్రత్యేక చట్టం తెస్తామని పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీని వీలైనంత త్వరగా బీసీల చట్టాన్ని అమలు చేయాలని కోరారు.

# గంజాయి, ఆల్కహాల్ సైబర్ నేరాల పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 27)

ప్రకాశం జిల్లాఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు కంభం పట్టణంలోని ఆల్ఫా హైస్కూలు విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆల్కహాల్, గంజాయి, బాల్యవివాహాలపై కంభం పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ కె మల్లికార్జున రావు, ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నాయని, ఈజీ మనీ పేరిట విద్యార్థులకు డబ్బు ఆశచూపించి అనేక రకాలుగా మోసం చేస్తున్నారని ఇలాంటి సైబర్ నేరాలపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దని అందరూ చక్కగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకునిరావాలని, అలాగే బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, విద్యార్థినులు, ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మీ పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని, మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, మాదకద్రవ్యాలకు అలవాటు పడి మీ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్య వివాహం ఒక సామాజిక చెడు, నేరం

## పెద్దారవీడు మండల అభివృద్ధి అధికారి జాన్ సుందరం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 27)

బాల్య వివాహ-రహిత భారత్ బాల్య వివాహానికి వ్యతిరేకంగా బాల్య వివాహం ఒక సామాజిక చెడు, నేరం. ఇది బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి అడ్డంకిగా మారి, వారి కలలను సాకారం చేసుకోవడంలో అడ్డుకుంటుంది అని పెద్దారవీడు మండల అభివృద్ధి అధికారి జాన్ సుందరం అన్నారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణ నందు బాల్య వివాహాలు జరగకుండా ఉండేందుకు ప్రతిజ్ఞ చేశారు. నా కుటుంబం, చుట్టుపక్కల ప్రాంతాలలో, లేదా సమాజంలో ఎలాంటి బాల్య వివాహం జరుగకుండా చూస్తానన్నారు. బాల్య వివాహాలకు సంబంధించిన ఎలాంటి ప్రయత్నాన్ని పంచాయితీ లేదా ప్రభుత్వ అధికారులకు తెలియజేసీ బాల వివాహ కార్యకర్తను అన్నారు. ప్రతి పిల్లవాడి విద్యా హక్కు, భద్రత కోసం నా గొంతు వినిపిస్తాను మరియు బాల్య వివాహ-రహిత భారత్ నిర్మాణం కొరకు నా వంతు కృషి చేస్తాను అన్ని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కార్యకర్తలు, టిడిపి నాయకులు గుండంచర్ల సర్పంచి రామకృష్ణారెడ్డి, టిడిపి నాయకులు గొట్టం శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీధి విక్రయదారులు స్వానిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి





## 69 మంది స్వానిధి లబ్ధిదారులకు రుణాలు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

ఈ నెల 27వ తేదీన ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని వీధి విక్రయదారుల ప్రయోజనం కోసం "స్వానిధి భీ - స్వాభిమాన్ భీ" పక్షోత్సవాలలో భాగంగా యూనియన్ బ్యాంక్ నుండి 69 మంది స్వానిధి లబ్ధిదారులకు రుణాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ శ్రీనివాసరావు, చీఫ్ మేనేజర్ సాంబశివరావు పాల్గొని మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతి స్వానిధి లబ్ధిదారులకు డిజిటల్ జర్నీ ద్వారా వెంటనే రుణాలు మంజూరు చేస్తున్నామని అవకాశాలను సద్వినియోగం చేసుకోమని తెలిపారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ వీధి విక్రయదారుల సమగ్రభివృద్ధి, సాధికారత ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం స్వానిధి పథకంను అమలు చేస్తున్నది. దీనిద్వారా ఎనిమిది రకాలైన సోషియో,ఎకనామిక్, భద్రత పథకాలలో వారు తప్పకుండా నమోదుకావాలని, వాటి ద్వారా వ్యాపారాలకు, కుటుంబానికి సెక్యూరిటీ ఉంటుందని, తెలియజేశారు. డిజిటల్ ట్రాన్సాక్షన్స్, క్యూఆర్ కోడ్ స్కానర్ల వలన ఉపయోగాలు, డిజిటల్ ట్రాన్సాక్షన్ వలన వారికి ఇంట్రెస్ట్ సబ్సిడీ వస్తుందని తెలియజేశారు. అధిక వడ్డీల బారినపడి చిరువ్యాపారులు చితికి పోకుండా ఉండేందుకు పీఎం స్వానిధి దోహదపడుతుంది. ప్రధానంగా సోషల్ సెక్యూరిటీ స్కీంల ద్వారా పిఎం సురక్ష బీమా యోజన, పి.యం జీవనజ్యోతి బీమా యోజన, పీఎం జనదన్ యోజన, వన్ నేషన్ వన్ రేషన్ కార్డ్, పియం జన సురక్ష యోజన,భవన నిర్మాణ కార్మికుల ఇన్సూరెన్స్, పియం మాతృ వందన యోజన, ఆయుష్ మాన్ భారత్, పీఎంజేజేబీవై మొదలగు వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీఈ ఎన్ జయ కుమార్, టీఈ సంతోష్ కుమార్, ఒంగోలు సిటీ మిషన్ మేనేజర్ జి కల్పన , ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.



# కార్తీక వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న దామచర్ల నాగసత్యలత











(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)

కొత్తపట్నం గ్రామంలోని నల్లూరి గార్డెన్స్ నందు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సతీమణి దామచర్ల నాగసత్యలత ఆధ్వర్యంలో నగరంలోని టిడిపి మహిళలకు కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరం చుట్టూ వైపుల మహిళలు పాల్గొని చిన్న పెద్ద తేడా లేకుండా పాటలకు డాన్సులు వేస్తూ, కోలాటాలు వేసి సంతోషంగా గడిపారు . ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు. దామచర్ల నాగసత్యలత మాట్లాడుతూ కార్తీకమాసంలో అందరితో కలిసి భోజనాలు చేయడం చాలా సంతోషంగా ఉందని పిలవగానే వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోదూరు వెంకటేశ్వరరావు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈషా గ్రామోత్సవం వాలీబాల్ టోర్నమెంట్‌లో అనపగుంట టీం విజేత



(షణ్ముఖ వెలుగు, తడ, నవంబర్ 27)

ఆదివారం తిరుపతిలో జరిగిన 16వ ఈషా గ్రామోత్సవం టోర్నమెంట్ వాలీ బాల్ టోర్నమెంట్‌లో అనపగుంట చెందిన టీం విజేతగా నిలిచారు. గెలిచినా టీం కి రూ.6,000 నగదు బహుమతిగా ఇచ్చారు. గెలిచిన టీం మెంబర్స్ సంజయ్ దీక్షిత్, ప్రశాంత్, మౌళి, సంజయ్, తులసి, రోహిత్, కామేష్‌లు కలసికట్టుగా ఆడి విజయం సాధించారు.

## వీపిఆర్ ది గ్రేట్... పీజీ మెడికల్ సీట్లు ఎట్టకేలకు సాధించారు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 27)

నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి ఫలించింది. జిల్లాకు ఎంతో ప్రతిష్టాత్మకమైన నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జనరల్ సర్జరీ విభాగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌కు సంబంధించి ఆర్థోపెడిక్ జనరల్ సర్జరీ అయిదు కొత్త సీట్లు కేటాయిస్తూ కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసింది. నెల్లూరు మెడికల్ కళాశాలలో 2024 - 25 సంవత్సరానికి సంబంధించి కాలేజీలో ఆర్థోపెడిక్ జనరల్ సర్జరీకి ఈ సీట్లు కేటాయించాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆగస్టు 29వ తేదీన నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ బిఎం గంగాధరాన్ని ఢిల్లీలో కలిసి వివరించారు. అదే విధంగా సీట్ల గురించి చర్చించారు. జర్నల్ సర్జరీకి సంబంధించి ఐదు, ఆర్థోపెడిక్ సంబంధించి నాలుగు సీట్లను కేటాయించింది. సీట్లు కేటాయించడం ద్వారా యువ డాక్టర్లకు సీట్లు అందుబాటులోకి వచ్చి పేదలకు మంచి వైద్యం అందుతుందని ఆయన చెప్పారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

కొమెర దుర్గారావు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 27)

టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలుపెట్టి నవంబర్ 26 నాటికి నెల అవుతుంది. అలాగే మాచర్ల పట్టణంలోని కొన్ని బూతులలో టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం కాస్త తక్కువగా నమోదయింది. అలాగే నాలుగైదు బూత్ లలో సభ్యత్వ నమోదు ఎక్కువగా జరిగింది. కావున సభ్యత్వం తక్కువగా నమోదైన బూత్ లలోని యూనిట్ ఇన్చార్జిలు బూత్ ఇన్చార్జిలు కలిసి నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు కోరారు.

## మాచర్ల పురపాలక సంఘం నందు కూరగాయల మార్కెట్ షాపులు బహిరంగ వేలం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, నవంబర్ 27)

మాచర్ల పురపాలక సంఘం పరిధిలో యున్న కూరగాయల మార్కెట్, సంద్రి మార్కెట్, జంతు వధశాల (మాంసము మార్కెట్) ఐడిఎస్‌ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ నందు 19 షాప్ రూమ్‌లకు 27.11.2024 న ఉదయం 11 గంటలకు మునిసిపల్ కార్యాలయం నందు కమీషనర్‌చే బహిరంగా వేలము నిర్వహించబడింది. సదరు బహిరంగ వేలం నందు కూరగాయల మార్కెట్‌ను మువ్వా చైతన్య రూ.2,40,000, సంద్రి మార్కెట్ జి సత్యనారాయణరెడ్డి రూ.2,19,000, మటన్ మార్కెట్ చల్లా నాగలక్ష్మి రూ.36,000కు హెచ్చు పాటలకు పాడియున్నారు. ఐడిఎస్‌ఎంటి షాపింగ్ కాంప్లెక్స్‌లోని 19 షాపులకు గాను 9 షాపులు పాటలు పాడియున్నారు. షాపు నెం.3,6,12,13 షాపులకు ఒక్కరు మాత్రమే పాల్గొనియున్నారు. 11,14,15,17,18, 19 షాపులకు ఒక్కరు కూడా పాటలో పాల్గొనలేదన్నారు. కావున పై తెలిపిన సింగిల్ పాటదారులు, పాటలో పాల్గొనని షాపు లకు తిరిగి వేలం వేసే తేదీని ప్రకటించడం జరుగుతుందని మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలియజేశారు.

## బాల్య వివాహాలకు ముగింపు పలుకుదాం

### - ఎంఈఓ కరుణ కుమారి - స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్

(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 27)

బాలల బంగారు భవిష్యత్తుకు బాలల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాల నివారణకు గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టింది. ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా ఆదేశాల మేరకు బాల్య వివాహ రహిత ప్రకాశం కొరకు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఎంఈఓ కరుణ కుమారి అన్నారు. బుధవారం స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసాపురం హైస్కూల్లో కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఎంఈఓ కరుణ కుమారి మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో జరుగుతున్న "బాల్యవివాహాల ముగింపు" ప్రచారం కార్యక్రమంలో సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి అని అన్నారు. పౌరులందరూ ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొని బంగారు బాల్యం - బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్, బాల్య వివాహ రహిత భారతదేశం ను నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అన్ని గ్రామాలలో బాల్య వివాహాల ముగింపు కు ప్రతిజ్ఞ లక్ష్మి నరసాపురం హైస్కూల్లో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సమయంలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని బాల్య వివాహాలకు ముగింపు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొని బాల్య వివాహాలకు ముగింపు పలికి బాల్య వివాహాల రహిత సమాజ నిర్మాణంలో మీ వంతు సహకారం అందించి బాలల అందరికీ ప్రకాశవంతమైన సురక్షితమైన బంగారు బాల్యాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఐషాక్, సిఆర్పి తిరుపతయ్య, ఎస్ఎంసి చైర్మన్ బి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బి మాధవరావు, ఎస్ డి ఖాదర్ వలీ, పి గాయత్రి, జ్యోతిలక్ష్మి, ఎం ఖాజా హుస్సేన్, రహిమాన్, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.





## పంచాయితీ నుండి పార్లమెంటు వరకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించండి

### జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 27)

వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సదర్భంగా ప్రకాశం జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి వికలాంగుడికి సింగిల్ రేషన్ కార్డు మంజూరు చేయాలి ప్రభుత్వ బంజర్ భూమిలో తొలి ప్రాధాన్యత వికలాంగులకు ఇవ్వాలి ప్రతి వికలాంగులకు అంత్యోదయ రేషన్ కార్డులు మంజూరు చేయాలి. వికలాంగుల కార్పొరేషన్ కు 1000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి. 60 సంవత్సరాలలోపు ఉన్న ప్రతి వికలాంగుడికి సబ్సిడీ రుణాలు ఇవ్వాలి. 2016 వికలాంగుల హక్కుల చట్టమును అమలు చేయాలి. వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇంటి పట్టా ఇచ్చి పక్క గృహం మంజూరు చేయాలి పంచాయితీ నుండి పార్లమెంటు వరకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించండి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం యర్రగొండపాలెం తహశీల్దార్ బాల కిషోర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కనమాల కోటేశ్వరరావు, గౌరవఅధ్యక్షులు చేదూరి సుధాకర్, వెంకటనారాయణ, బ్రహ్మారెడ్డి, నాసర్ వలి, శ్రీను, వెంకటేశ్వర్లు, వికలాంగులు పాల్గొన్నారు.



## ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ వారి 56 వ వార్షికోత్సవం






(షణ్ముఖ వెలుగు, మాచర్ల, నవంబర్ 27)

మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి గుడి ఆవరణలో బుధవారం భారతదేశం లోని ప్రముఖ వ్యవసాయ ఉత్పతుల తయారి సంస్థ ఏరిస్ ఆగ్రో లిమిటెడ్, ముంబయి,, కంపెనీ స్థాపించి 55 సంవత్సరాలు పూర్తి చేసుకొని, 27-11-2024వ తేదిన 56వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా దేశంలోని పలు దేవాలయాల్లో, వృధాశ్రమాలల్లో, పాటశాలల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగా ఇంకా పలు సేవాకార్యక్రమాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మాచర్ల పట్టణంలోని శ్రీ వాసవి వృధాశ్రమంలో, మాచర్ల మండలం జమ్మలమడక గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి గుడి ఆవరణలో, మార్కాపురం మండలం గొబ్బూరు గ్రామంలో రామాలయం గుడి ఆవరణలో అన్నదాన కార్యక్రమాలు జరుతున్నాయి. ఏరిస్ కంపెనీ వ్యవసాయంలో ఉపయోగించే నాణ్యమైన పోషక ఎరువులను 100కి పైగా బ్రాండ్లలో తయారు చేస్తున్నది. ఏరిస్ ఉత్పతులను వాడిన పొలాల్లో అధిక దిగుబడి ఉంటుంది. ఈ కార్యక్రమంలో కంపెనీ ఆఫీసర్లు జి అమరయ్య, జి రాజేష్, ఎస్ శ్రీనివాసరావు, టి రామిరెడ్డి, వేణుగోపాలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ మండల అధ్యక్షుడు గంగసాని





(షణ్ముఖ వెలుగు, పామూరు, నవంబర్ 27)

బుధవారం బెంగుళూరులో జరిగిన పామూరు మండలం దూబగుంట్ల గ్రామానికి చెందిన చింతలపూడి కొండారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కొండారెడ్డి దంపతులను ఆశీర్వదించి వారికి పామూరు మండల వైసిపి అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, కందుల శ్రీనివాసులురెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మితికాల బాలకృష్ణ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


## అపార్ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి




(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 27) మండలంలో పాఠశాల విద్యార్థుల అపార్ నమోదు ప్రక్రియను వేగవంతంగా, త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఈవో-2 టి.శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక వాసవి విద్యానికేతన్, ఆల్ఫా, గౌతమ్ స్కూల్ తదితర ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల్లో అపార్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులందరికీ ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ(అపార్) నమోదు తప్పనిసరిని, తల్లిదండ్రుల ధ్రువీకరణతో విద్యార్థులందరికీ అపార్ ఐడీలను నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో సీఆర్పీలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బంగారు బాల్యం పై అవగాహన ర్యాలీ




(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 27)
కంభం మండలంలోని తురిమెళ్ళ అంగన్వాడి కార్యకర్తలు, ఎన్ ఆర్ తురిమెల్ల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు బుధవారం బంగారు బాల్యంపై భారీ ర్యాలీని నిర్వహించారు. సర్పంచ్ మాదా సుభద్ర ఆధ్వర్యంలో ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు సచివాలయ సిబ్బంది సంయుక్తంగా బంగారు బాల్యంపై అవగాహన కలిగిస్తూ ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ భాస్కర్ నాయుడు మాట్లాడుతూ బంగారు బాల్యం వారోత్సవాల్లో భాగంగా బాలల భవిత, భద్రతలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగించినట్లు తెలిపారు. బంగారు బాల్యం కార్యక్రమం బాలికలలో స్ఫూర్తిని ధైర్యాన్ని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పివిఎన్ కళ్యాణి, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కంది, అలసంద, మిరప పంటలను పరిశీలించిన ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 27)
బుధవారం మండలంలోని కొత్తపల్లి, ఇడుపూరు గ్రామాల యందు పొలంపిలుస్తుంది కార్యక్రమం ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కంది, అలసంద పంటల యందు మారుకా మచ్చలపురుగును గమనించి ఉధృతిని బట్టి నివారణకు ఒక ఎకరానికి క్లోరో పైరిపాస్ 50% ఈసీ 300 ఎంఎల్ లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ ఏ100 గ్రామ్స్ లేదా ఫ్లూబెండామైడ్ ఏ50, ఎంఎల్ వేప నూనె ఏ300 ఎంఎల్‌తో కలిపి పిచికారీ చేసుకోవడం ద్వారా వాటి ఉధృతి తగ్గుతుందని తెలిపారు. హెచ్ఓ రమేష్ మిరప పంటను పరిశీలించి కొమ్మ ఎండతెగులు గురించి, దాని నివారణ చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది. తదుపరి కొత్తపల్లి, ఇడుపురు గ్రామాల యందు గ్రామ సభలు నిర్వహించి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా ప్రస్తుతం రబీ సీజన్ యందు సాగు చేసిన మిముము, శనగ, జొన్న, మొక్కజొన్న, వరి, మిరప పంటలకు రైతులు బీమా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, ఇడుపురు రైతుసేవా కేంద్రం సిబ్బంది సంధ్యా , సాయిరామ్ రైతులు పాల్గొన్నారు.

# కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్లాంటేషన్ ప్రోగ్రాం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 27)
స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏక్ పాడ్‌మా కే నామ్ ప్లాంట్ ఫర్ మథర్ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య పాల్గొని మొక్కలు నాటి అనంతరం మాట్లాడుతూ మొక్కల యొక్క ఆవశ్యకతను, మొక్కలను పెంచడం వల్ల వచ్చే ఉపయోగాలను తెలిపారు.అలానే కళాశాల దగ్గరలో గల పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఆవరణలో కూడా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి అనిల్ కుమార్.గారు కూడా పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, కళాశాల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి,జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి,పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.




# జిల్లాలో పలు పనులకు నితిన్ గడ్కరీని నిధులు కోరిన మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27)



ఢిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీని పార్లమెంటు భవనంలో ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలసి ప్రకాశం జిల్లాలో పలు రోడ్లు , తదితర పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మాగుంట కోరిన పనుల వివరాలు కంభం పాపినేనిపల్లి రోడ్డు, మార్కాపురం తర్లుపాడు రోడ్డు, యర్రగొండపాలెం దుర్గి రోడ్డు, ఊళ్ళపాలెం వేములపాడు రోడ్డు, ఎస్‌కే రోడ్డు, భైరవకోన రోడ్డు, కనిగిరి గుడిపాడురోడ్డు, కురిచేడు, దొనకొండ రోడ్డు, నాయుడుపాలెం, ఒంగోలు - నంద్యాల రోడ్డు, కారుమంచి-ఈతముక్కల-మోటుమాల రోడ్డులో బకింగ్ హామ్ కెనాల్ పై హై లెవెల్ బ్రిడ్జి, త్రోవగుంట - చదలవాడ బైపాస్ రోడ్డులో విద్యుత్ దీపాల ఏర్పాటు, శానికవరం గ్రామం, దోర్నాల-కుంట నేషనల్ హైవే నుండి సర్వీస్ రోడ్డు, సింగరాయకొండ దగ్గర గల ఎమర్జెన్సీ ల్యాండింగ్ రోడ్డు మరమ్మత్తులు, అదనపు పనులు, అందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి సింగరాయకొండ ఎమర్జెన్సీ ల్యాండింగ్ రోడ్డు మరమ్మత్తులు, అదనపు పనులకు, త్రోవగుంట-చదలవాడ, బైపాస్ రోడ్డులో విద్యుత్ దీపాల ఏర్పాటుకు వెంటనే నిధులు మంజూరు చేస్తానని, మిగతా పనులకు కూడా త్వరలో నిధులు ఏర్పాటు చేస్తానని తెలిపారు.

# రామాయపట్నం పెదపట్టపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

### వ్యవసాయ అధికారిణి బి తిరుమల జ్యోతి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 27)
మండల పరిధిలోని పెదపట్టపాలెం రామాయపట్నంలో వ్యవసాయ అధికారిణి బి తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా రైతులు నారుముడి పోసుకొని ఉన్నారు కొంతమంది నాట్లు వేసుకుంటున్నారు కాబట్టి రైతులకు ఎరువుల యాజమాన్యం మీద అవగాహన కల్పించడం జరిగింది. ఎరువులు ఎలా వేసుకోవాలి నత్రజని ఎన్ని దఫాలులో వేసుకోవాలి, భాస్ఫరం మొత్తం అడుగు దుక్కులోనే వేసుకోవాలి, పొటాషియం రెండు దఫాలలో వేసుకోవాలి అని రైతులకు ఎరువుల యాజమాన్యం మీద అవగాహన కల్పించడం జరిగింది మరియు సూక్ష్మ ఘాతు లోపాలు జింక్ ముఖ్యంగా చలికాలంలో రావటం జరుగుతుంది చెప్పి రైతులు జింక్ సల్ఫేట్ 20 కేజీలు మరియు చౌడు భూములు ముఖ్యంగా జిప్సం వేసుకున్నట్లయితే అధిక దిగుబడి సాధించవచ్చుఅని రైతులకు మట్టి పరీక్ష నమూనా ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని బి.తిరుమల జ్యోతి, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.






# చంద్రశేఖరపురం వద్ద వెహికల్ అండర్ పాస్ ఏర్పాటు చేయాలి

### ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి
### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ వేమిరెడ్డి వినతి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, నవంబర్ 27)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కొడవలూరు మండలంలోని చంద్రశేఖరపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారి-16పై వెహికల్ అండర్ పాస్ (వియుపి) ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఈ మేరకు బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ముందుగా నితిన్ గడ్కరీని ఎంపీ వేమిరెడ్డి గారు శాలువాతో సత్కరించారు. అనంతరం నెల్లూరు జిల్లాలో జాతీయ రహదారులపై చేపట్టాల్సిన అభివృద్ధి అంశాలను ఆయనతో చర్చించారు. చంద్రశేఖరపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ఎలాంటి అండర్ పాస్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఎంపీ వేమిరెడ్డి.. కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సమీప గ్రామాలైన సంజీవ నగర్, పెయ్యలపాలెం, ఊచగుంటపాలెం, చౌటపాలెం, తడకలూరు, దగదర్తి తదితర గ్రామాల ప్రజలు పలువురు మరణించగా, మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారని వివరించారు. ఈ నేపథ్యంలో చంద్రశేఖరపురం జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ (వియుపి)ను మంజూరు చేసి ప్రజల అవస్థలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

## అన్ని రకాల సర్వేలను తప్పులు లేకుండా పూర్తి చేయాలి

### ప్రాజెక్టు డైరెక్టర్ టి వసుంధర




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 27)
మార్కాపురంలోని డ్వాక్రా బజార్లో వెలుగు కార్యాలయంలో మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం తర్లపాడు కొనకనమిట్ల పొదిలి మండలాలకు సంబంధించిన వీవోఏలకు ప్రాజెక్టులో నిర్వహిస్తున్న రుణాల రికవరీ. ఉమెన్ లేడ్ ఎంటర్ప్రైజెస్ ఎస్ ఎస్‌హెచ్‌జీ స్కీమ్ ప్రొఫైల్ యాప్ సర్వే గురించి బ్యాంకు రుణాల గురించి ముఖ్యంగా బాల్య వివాహాల గురించి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి జండర్ విషయాల పైన వివోఏలకు గౌరవ ప్రాజెక్టు డైరెక్టర్ టి వసుంధర వివోఏలను రివ్యూ నిర్వహించారు. అదే విధంగా గ్రామ స్థాయిలో పేదలతో పనిచేస్తున్న గ్రామ సంఘ వివోఏలు చక్కగా పనిచేయాలని, అన్ని రకాల సర్వేలను తప్పులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని మహిళా సంఘ సభ్యులు అందరూ తీసుకున్న రుణాలు ద్వారా జీవనోపాలను మెరుగుపరచుకొని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఐబి నరసింహారావు, ఎస్వీఈపీ ఏపీఎమ్ సుబ్బారావు, తర్లుపాడు ఏపిఎం రమేష్, మార్కాపురం ఏపియం డి పిచ్చయ్య, శ్రీనిధి మేనేజర్ సులోచన, ఎల్‌సి నాగభూషణం, సీసీలు వివోఎల్ అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్, ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానంతరం వెలుగు సిబ్బంది వివోఏలతో ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో వెలుగు కార్యాలయం నుంచి హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వరకు జెండర్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.

## 21వ డివిజన్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 27) టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆదేశాల మేరకు ఒంగోలు మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు డీఈ, ఏఈ, మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బందితో బుధవారం 21వ డివిజన్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఏర్పాటు చేశారు. 21 డివిజన్ అధ్యక్షుడు గొల్లపూడి బాబురావు ఆధ్వర్యంలో డివిజన్లో ఉన్న సమస్యలు కాలువ కూడికలు , జంగిల్ క్లీనింగ్ చేయించారు. సమస్యల పై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ డివిజన్ అధ్యక్షురాలు అలజంగి, వాసవి నాయుడు, 175 బూత్ ఇంచార్జ్ గుంజి అంజి, 176 బూత్ ఇంచార్జ్ పఠాన్ నాయబ్ రసూల్ , 177 బూత్ ఇంచార్జ్, గుంజి నరసింహారావు, దేవరకొండ అనుపమ కుమార్, వేముల ప్రవీణ్, బత్తుల శ్రీనాధ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com